నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

శనివారం 7 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 7, 2023

KAMAREDDY

పేజీలు : 12
PAGES



జక్కల్‌దాని తండాలో చిన్నారులకు అల్పాహారం అందిస్తున్న సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి

# కమ్మని అల్పాహారం.. కడుపు నిండా భోజనం

- మరో మానవీయ పథకానికి శ్రీకారం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' ప్రారంభం
- విద్యార్థులకు అల్పాహారం అందజేసిన స్పీకర్ పోచారం, మంత్రి వేముల, ఎమ్మెల్యేలు

-లోపలి పేజీల్లో..

**సీఎం కేసీఆర్** మరో మానవీయ పథకానికి శ్రీకారం చుట్టారు. బడి పిల్లలకు కడుపు నిండా భోజనం పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఉదయం వేళ కమ్మని అల్పాహారాన్ని అందించాలని నిర్ణయించింది. ఖాళీ కడుపులతో పాఠశాలకు వచ్చే పేదింటి బిడ్డలకు శుక్రవారం బ్రేక్‌ఫాస్ట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. బాన్సువాడ జక్కల్‌దాని తండాలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, వేల్పూర్‌లో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి లాంఛనంగా ఈ పథకాన్ని ప్రారంభించారు. మిగతా నియోజకవర్గాల్లోనూ ఎమ్మెల్యేలు సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించి విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. చిన్నారులతో సరదాగా ముచ్చటిస్తూ వారితో కలిసి అల్పాహారం చేశారు.

–నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 6



బిచ్కుందలో వందపడకల దవాఖానకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీశ్‌రావు, ఎంపీ బీబీ పాటిల్, జడ్పీ చైర్‌పర్సన్ శోభ, ఎమ్మెల్యే షిండే, కలెక్టర్ జితేశ్ పాటిల్

## మహారాష్ట్రలో గొడ్డుకారం..

# ఇక్కడ మమకారం..

- సీఎం కేసీఆర్ పరిపాలనలో ప్రతి కుటుంబానికీ మేలు
- ప్రజల్లో బలంలేని కాంగ్రెస్ పార్టీ ఫేక్ సర్వేలను నమ్మొద్దు
- బీఆర్‌ఎస్ బహిరంగ సభల్లో రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు
- బిచ్కుంద, ధర్పల్లిలో 100 పడకల దవాఖానల నిర్మాణానికి శంకుస్థాపన
- ఉభయ జిల్లాల్లో 4గంటల పాటు ఆరోగ్య శాఖ మంత్రి సుడిగాలి పర్యటన

**డబుల్ ఇంజిన్** ప్రభుత్వాలతో పెద్దగా ప్రయోజనం లేదని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పక్కనున్న మహారాష్ట్రలో కనీసం సూది, మందు కూడా దొరకడం లేదన్నారు. కాంగ్రెస్‌కు మరోసారి అవకాశమిస్తే ఆగమవుతామని హెచ్చరించారు. శుక్రవారం ఉమ్మడి జిల్లాలో పర్యటించిన హరీశ్‌రావు.. బిచ్కుంద, ధర్పల్లి మండల కేంద్రాల్లో 100 పడకల దవాఖానల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభల్లో పాల్గొన్నారు. కేసీఆర్ సర్కారు సంక్షేమ పాలనను వివరిస్తూనే ప్రతిపక్షాల తీరును ఎండగట్టారు.

నిజామాబాద్,అక్టోబర్6(నమస్తేతెలంగాణ ప్రతినిధి)/నిజాంసాగర్

మధ్య పేజీల్లో



సభలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

## నేడు కామారెడ్డికి కేటీఆర్

- మినీ స్టేడియానికి శంకుస్థాపన
- డిగ్రీ కళాశాల మైదానంలో బహిరంగ సభ



వివరాలు 3లో

## గురుకులాల్లో నాణ్యమైన విద్య



స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్

- విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- రూ. కోట్లతో సౌకర్యాల కల్పన: ఎమ్మెల్యే జాజాల
- ఎల్లారెడ్డి గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో అభివృద్ధి పనుల ప్రారంభం - 8 లో..

## మాట నిలబెట్టుకున్న కేసీఆర్ సర్కారు

- సొంతింటి కల పరి'పూర్ణ'ం - 8 లో..
- పూర్ణకు ఇల్లు కట్టిస్తామని గతంలో హామీ
- కామారెడ్డిలో నిర్మించి ఇచ్చిన ప్రభుత్వం
- ప్రారంభించిన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

గృహప్రవేశ కార్యక్రమంలో విప్ గంప గోవర్ధన్, మలావత్ పూర్ణ

